నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023 | WANAPARTHY | పేజీలు : 12 PAGES

## విజయానికి చిహ్నం విజయదశమి

- ఎస్పీ రక్షితామూర్తి
- ఘనంగా ఆయుధ పూజ
- ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ
- కోటలో సంస్థానాధీశుల పూజలు

8



ఆయుధాలకు పూజలు చేస్తున్న ఎస్పీ రక్షితామూర్తి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి నిరంజన్‌రెడ్డి

## ప్రజాసేవను తపస్సులా స్వీకరించాం..

8

- అపోహలను తొలగించి అభివృద్ధి చేశాం
- కాంగ్రెస్ జీవితకాలం మోసపూరితమే..
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- నిర్దిష్టమైన ప్రణాళికతో బీఆర్ఎస్ ముందడుగు
- సింగిరెడ్డి కృషితోనే వనపర్తి అభివృద్ధి
- చేసిన పనులను ప్రజల ముందుంచుతాం
- మళ్లీ నిరంజన్‌రెడ్డినే గెలిపించుకుంటాం
- మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి
- పెబ్బేరులో 200మంది బీఆర్ఎస్‌లో చేరిక

## ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా మ్యానిఫెస్టో

- సంక్షేమంలో తెలంగాణ నెంబర్‌వన్
- అభివృద్ధిని చూసి ఆదరించండి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

8 లో..

# పేదింటికి భరోసా

### గులాబీ మ్యానిఫెస్టో అద్భుతం

- కేసీఆర్ బీమాతో ప్రతి కుటుంబానికి ధీమా
- తెల్లరేషన్ కార్డుదారులందరికీ ఉచిత ఆరోగ్య బీమా
- ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ఇన్సూరెన్స్
- ప్రభుత్వమే చెల్లించనున్న ప్రీమియం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రూపొందించిన సీఎం కేసీఆర్
- ప్రభుత్వ హామీతో ప్రజల్లో పెరిగిన భరోసా
- ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల కుటుంబాలకు ప్రయోజనం

బీఆర్ఎస్ సర్కారు ప్రజా సంక్షేమం కోసం ఎన్నో రకాల పథకాలను అమలుచేస్తున్నది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. కొత్త వాటికి శ్రీకారం చుడుతున్నది. సీఎం కేసీఆర్ మాట ఇచ్చాడంటే తప్పకుండా అమలు చేస్తారన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉన్నది. ఈ క్రమంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రకటించారు. ఇందులో అతి ముఖ్యమైనది 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా'.. ఈ పథకం కింద తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించడంతోపాటు ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించింది. ఏ కారణం చేత మరణించినా ఇన్సూరెన్స్ చెల్లించేలా చర్యలు తీసుకోనున్నది. ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల కుటుంబాలకు ఈ పథకం కింద లబ్ధి చేకూరనున్నది. ఇలాంటి నిర్ణయం గతంలో ఏ ప్రభుత్వానికి రాలేదని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని, బీఆర్ఎస్‌కే తమ పూర్తి మద్దతు అని ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

*- వనపర్తి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ )*



4 & 5



మామిడిమాడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రచారంలో కారు జోరు..

- తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్
- నియోజకవర్గంలో విస్తృతంగా నాయకుల పర్యటన
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన
- మంత్రి నిరంజన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న జనం

వివరాలు.. 3

నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను బీఆర్ఎస్‌శ్రేణులు గడపగడపకూ వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే అసెంబ్లీ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీలో ప్రచారాన్ని తీవ్రతరం చేసిన బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా దూసుకుపోతున్నది. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పార్టీ బీఫారం అందుకున్న మంత్రి సింగిరెడ్డి ఒక్కరోజు కూడా వృథా కానివ్వడం లేదు. పక్కా ప్రణాళికతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను చుట్టి వస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముందుగా ఖిల్లాఘణపురం మండలంలోని గట్టుకాడిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అక్కడి నుంచే ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

-వనపర్తి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ)